ఊరూవాడా రామనామం..



శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ॥
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే ॥

దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థమై సాక్షాత్తు శ్రీహరియే కౌసల్యాపుత్రుడై ఈ భూమిపైన జన్మించారు. ఆ తిథిలోనే సీతమ్మవారితో పరిణయం జరగడంతో ఈ పర్వదినాన్ని మనం అనాదిగా గ్రామగ్రామాన శ్రీరామ నవమిగా జరుపుకుంటున్నాం.

ఈ సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం ఊరూవాడా కన్నుల పండువగా జరిగింది. రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. భక్తులకు తీర్థప్రసాదాలు, పానకం పంపిణీ చేశారు. పలుచోట్ల భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై శ్రీసీతారాముల వారిని దర్శించుకున్నారు. సాయంత్రం సీతారాముల ఉత్సవ విగ్రహాలను వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ మేరకు ఊరూవాడా రామనామంతో మార్మోగింది.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంటౌన్: గణేష్ టెంపుల్‌లో...



పాల్వంచరూరల్: యానంబైల్ రామాలయంలో



ఇల్లెందు: రామాలయంలో...



ఆంబజార్ పటేల్ చౌక్‌లో హారతి ఇస్తున్న మహిళలు



సత్యనారాయణపురం ఆలయంలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు



సుజాతనగర్: సర్వారంలో ...



చుంచుపల్లి: పెనగడప రామాలయంలో



ఇల్లెందురూరల్: సీతానగరంలో...





మామిడిగూడెంలో కల్యాణం నిర్వహిస్తున్న పురోహితుడు, 21పిట్ ఏరియాలో అన్నదానం




కొత్తగూడెంరూరల్: కారుకొండ గ్రామంలో...





పాల్వంచరూరల్: షిర్డీ సాయిబాబా మందిరంలో.., సూరారం ఆలయంలో..





జూలూరుపాడు: సీతమ్మ తల్లి తాళిబొట్టును చూపిస్తున్న పూజారి, హాజరైన భక్తులు



పాపకొల్లులో అన్నదానం





కొత్తగూడెంటౌన్: గౌతంపూర్‌లోని రామాలయంలో, భజన మందిరంలో ప్రసాదం పంపిణీ..



పాల్వంచ: భజన మందిర రామాలయంలో



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని



పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



టేకులపల్లి: శ్రీకోదండ రామాలయంలో...



మొక్కంపాడుతండాలో...



కోయగూడెంలో కల్యాణం జరిపిస్తున్న దంపతులు



ఇల్లెందు: జగదాంబ సెంటర్‌లో...



12వ వార్డులో అన్నదానం...

క్లుప్తంగా

వధువుకు వితరణ



నాగమణికి బియ్యం అందజేస్తున్న దాతలు

జూలూరుపాడు: మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ పెద్ద హరిజనవాడకు చెందిన యువతి పూర్ణకంటి నాగమణికి బుధవారం దాతలు ఆర్థిక సాయం అందజేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన నామణికి పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు, రెండు క్వింటాళ్ల బియ్యాన్ని దాతలు అందించారు. పోలుదాసు గోపాలకృష్ణమూర్తి, యల్లంకి సత్యనారాయణ, భూక్యా కళావతి, పెండ్యాల రాజశేఖర్, లకావత్ గిరిబాబు, అన్వర్‌పాషా, మంగముడి నాగేశ్వరరావు, దుద్దుకూరి నాగేశ్వరరావు, ఎండపల్లి సీతారాములు, కడియాల శ్రీనివాసరావు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మజ్జిగ, పానకం పంపిణీ



పంపిణీ చేస్తున్న ఆటో డ్రైవర్లు

సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (టీఏడీయూ) ఆధ్వర్యంలో బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా భక్తులకు రామవరంలోని జిల్లా కార్యాలయం వద్ద పానకం, మజ్జిగను పంపిణీ చేశారు. మర్రి కృష్ణ, చంటి, మాటేటి వెంకట్, శ్యామ్, కన్నా, సురేష్ అజీం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నిర్మూలనకు కృషి



పైపులైన్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ డీవీ

ఇల్లెందు: పట్టణంలోని 24 వార్డులలో ఎక్కడ మంచినీటి ఎద్దడి ఉన్నా తమకు తెలియజేయాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఇల్లెందు సీఎస్ఐ చర్చి సమీపంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నట్లు అక్కడి ప్రజలు చైర్మన్ డీవీ దృష్టికి తీసుకుని రాగా అక్కడికి చేరుకున్న ఆయన మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. రేపటిలోగా నీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. వేసవికాలంలో ఎక్కడ నీటి ఎద్దడి ఏర్పడినా తమకు సమాచారం అందించాలని తెలిపారు. ఆయన వెంట ఫిట్టర్ ఫయాజ్, జవాన్ కల్యాణ్ ఉన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎంకు మయూరి అవార్డు



డాక్టర్ వెంకటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న అతిథులు

జూలూరుపాడు: పాపకొల్లు గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు మయూరి అవార్డు లభించింది. ఈనెల 14న హైదరాబాద్‌లో తెలుగు వెలుగు సాహితీ సంస్థ ఐదు రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అవార్డుల ప్రదానం జరిగింది. విద్యారంగంలో విశేష సేవలు అందించిన రిటైర్డ్ హెచ్‌ఎం డాక్టర్ వెంకటేశ్వరరావు దంపతులను అతిథులు సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెగంటి వెంకటరమణ, రిటైర్డ్ కలెక్టర్ మానేపల్లి సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్, వంగాల శాంతి కృష్ణ, టి.గౌరీశంకర్, దైవజ్ఞ శర్మలు సన్మానించి, అవార్డు, గోల్డ్‌మెడల్ మెమెంటో అందజేశారు. ఈ విషయాన్ని బుధవారం స్థానిక విలేకరులకు అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 24 అవార్డులు, 11 గోల్డ్ మెడల్స్, ఐదు నంది అవార్డులు అందుకున్నట్లు పేర్కొన్నారు.

నేడు మహిళా శంఖారావం సభ

ఇల్లెందు: స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో గురువారం మహిళా శంఖారావం సభ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియేల్ ఒక ప్రకటనలో తెలిపారు. 19న మహబూబాబాద్‌లో ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ దాఖలు చేయనున్నారని, అనంతరం బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

సింగరేణిలో కార్మికుల పాత్ర కీలకం

సింగరేణి(కొత్తగూడెం)/చుంచుపల్లి: తెలంగాణకు మణిహారమైన సింగరేణి అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని ఖమ్మం లోక్‌సభ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు అన్నారు. కొత్తగూడెం ఏరియాలోని వివిధ గనుల్లో మంగళవారం పర్యటించిన ఆయన కార్మికులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని కేంద్రం ప్రైవేటీకరణ చేయనుందంటూ అసత్య ప్రచారం చేసిందని ఆరోపించారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం సైతం విమర్శలు, ఆరోపణలతోనే కాలక్షేపం చేస్తోందని విమర్శించారు. మరోమారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రానున్నందున ఖమ్మం ఎంపీగా తనను గెలిపిస్తే సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి పాటుపడతానని తెలిపారు. ఆతర్వాత వినోద్‌రావు కొత్తగూడెంలోని గణేష్ టెంపుల్, రుద్రంపూర్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన



సింగరేణి కార్మికులతో బీజేపీ అభ్యర్థి వినోద్‌రావు

శ్రీసీతారాముల కల్యాణంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్‌తో పాటు నాయకులు జీవీకే.మనోహర్ రావు, నాయుడు నాగేశ్వరరావు, నరేంద్రబాబు, పి.మాధవనాయక్, జి.కృష్ణారెడ్డి, జి.వెంకటరెడ్డి, భీమా, ఉదయ్‌కుమార్, అల్లి ప్రకాశ్, నిర్మల, సురేష్, మనోహర్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం పనులు అడ్డగింత

సుజాతనగర్: సుజాతనగర్‌లోని ఎదుళ్లవాగుపై సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. చెక్‌డ్యామ్ నిర్మాణం వల్ల తమ పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణం వల్ల పర్యావరణానికి నష్టంతో పాటు, రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదని, రైతుల అనుమతి లేకుండా పంట పొలాల్లో తవ్వకాలు చేపట్టడం సరికాదన్నారు. ఆకుల నాగేశ్వరరావు, కొండె కృష్ణ, గుర్రం రాములు, నరేందర్, రాములు,గడ్డం రామారావు, మోహన్ రావు పాల్గొన్నారు.

ప్రసాద్ కుటుంబాన్ని ఆదుకోవాలి



జీఎంతో చర్చిస్తున్న కార్మిక సంఘాల నేతలు

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో కన్వేయన్స్ వెహికల్ డ్రైవర్‌గా పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన కంప ప్రసాద్‌ను యాజమాన్యం ఆదుకోవాలని ఇఫ్టూ- సీఐటీయూ సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం ఇల్లెందు ఏరియా ఎస్‌ఓటూ జీఎం మల్లారపు మల్లయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం యాకుబ్‌షావలీ, ఎస్‌ఏ నబీ మాట్లాడుతూ... డ్యూటీలో ఉన్నప్పుడు గుండెపోటు రాగా కొత్తగూడెం తరలించారని, వైద్యం పొందుతూ ప్రసాద్ మృతి చెందినట్లు తెలిపారు. విధుల్లో మృతి చెందిన కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పరిహారం చెల్లిస్తామని ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. పరిహారం అందేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాయం వెంకన్న, తాళ్లూరి కృష్ణ, రాజేష్, గోపి, అస్లాం, ఊట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భట్టిని కలిసిన నాయకులు

కొత్తగూడెంరూరల్: భద్రాచలం నుంచి ఖమ్మం వెళ్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలను బుధవారం కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఏనుగుల అర్జున్‌రావు, మోతుకూరి ధర్మారావు, కాసుల వెంకట్, ఎంఏ రజాక్, కౌన్సిలర్లు ఉన్నారు.

ఎన్నికల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

పాల్వంచ: ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన డీఎంహెచ్ఓ జేవీఎల్ శిరీష, డీసీహెచ్ఎస్ రవిబాబులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో గత నెల 16వ తేది నుంచి ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అయినా ఈనెల 15న వారు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టీయూసీ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని, ఆధారాలు అధికారులకు పంపించినట్లు చెప్పారు. సాయి, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, నిరంజన్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో జీసీసీ సేల్స్ డిపోలు

- వర్షాలకు తడిసి, పందికొక్కులతో సరుకు నష్టం
- పాల్వంచ బ్రాంచ్ పరిధిలో మొత్తం 32 డిపోలు
- పట్టించుకోని అధికారులు



రేగులగూడెంలో శిథిలావస్థకు చేరిన జీసీసీ సేల్స్ డిపో



కూలేందుకు సిద్ధంగా ఉన్న సేల్స్‌మెన్ క్వార్టర్

పాల్వంచరూరల్: సంవత్సరాల క్రితం నిర్మించిన గిరిజన సహకార (జీసీసీ) సంస్థ సేల్స్ డిపోల భవనాలు శిథిలావస్థకు చేరడంతో సరుకు నిల్వలు అస్తవ్యస్తంగా మారాయి. వర్షాకాలంలో నిత్యావసరాలు తడిసిపోతున్నాయి. దీనికి తోడు పందికొక్కుల బెడదతో నష్టం వాటిల్లుతోందని సేల్స్‌మెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం జీసీసీ డివిజన్ పరిధిలోని పాల్వంచ బ్రాంచి పరిధిలో మొత్తం 32 సేల్స్ డిపోలు ఉన్నాయి. ఇందులో ఎనిమిది డిపోలు మహిళా స్వయం సహాయక గ్రూపులకు కేటాయించగా, 24 డిపోలు గిరిజన సహకార సంస్థ పరిధిలో ఉన్నాయి. ఇందులో 11అద్దె భవనంలో, 13 సొంత భవనంలో నడుస్తున్నాయి. ఆరు డిపోల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. పాల్వంచ మండలం రేగులగూడెం, యానంబైల్, ములకలపల్లి మండలంలో ములకలపల్లి, తిమ్మంపేటలోని భవనాలు రెండు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని మైలారంలోని సేల్స్ డిపోలు శిథిలావస్థకు చేరాయి. ఈ భవనాల్లో సేల్స్‌మెన్లు ప్రతీనెల బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను నిల్వ చేసుకుని గిరిజనులకు విక్రయిస్తుంటారు. వర్షం వచ్చినప్పుడు నిల్వ చేసిన సరకులు తడిసిపోతున్నాయి. దీనికి తోడు పందికొక్కులతో నష్టం జరుగుతోందని సేల్స్‌మెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అద్దె భవనాలతో ఆర్థిక భారం...

11 జీసీసీ సేల్స్ డిపోలకు సొంత భవనాలు లేకపోవడంతో గిరిజన గ్రామాల్లో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఒక్కో సేల్స్ డిపోకు సుమారు రూ.రెండు వేల నుంచి మూడు వేల పైన నెలనెలా అద్దెలు చెల్లిస్తున్నారు. దీని వలన ప్రతీనెల జీసీసీకి ఆర్థిక భారం పడుతోంది.

అయినా సంబంధిత అధికారులు సొంత భవనాల నిర్మాణంపై ఆసక్తి చూపడం లేదు. సొంతంగా జీసీసీ సేల్స్ డిపో భవనాలు నిర్మిస్తే ప్రతీనెల చెల్లించే అద్దెలు మిగిలి ఆదా చేసే అవకాశం ఉంటుంది. అయినా ఆ దిశగా అధికారులు ఆలోచన చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నూతన భవనాల నిర్మాణంలో నిర్లక్ష్యం...

శిథిలావస్థకు చేరిన జీసీసీ సేల్స్ డిపోలకు నూతన పక్కా భవనాలు నిర్మాణం చేయాలని పలుమార్లు సంబంధిత ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని సేల్స్‌మెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేల్స్ డిపోలతోపాటు స్థానికంగా సేల్స్‌మెన్లు నివాసం ఉండే విధంగా క్వార్టర్లను కూడా సేల్స్ డిపోల పక్కనే గతంలో నిర్మించారు. అవి కూడా శిథిలావస్థకు చేరడంతో సేల్స్‌మెన్లు అందులో నివాసం ఉండలేని పరిస్థితిలో ఇతర ప్రాంతాల్లో అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే దిక్కులేదు.

ప్రతిపాదనలు పంపించాం...



పాల్వంచ జీసీసీ బ్రాంచి పరిధిలో సేసేల్స్ డిపోలు, సేల్స్‌మెన్ల క్వార్టర్లు చాలా సంవత్సరాల క్రితం నిర్మించినవి కావడంతో శిథిలావస్థకు చేరాయి. వాటిస్థానంలో నూతన డిపోలు, క్వార్టర్ల నిర్మాణం కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాము. ఆదేశాలు రావాల్సి ఉంది.

– బి.లక్ష్మాజీ, జీసీసీ మేనేజర్, పాల్వంచ

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్ దుర్గారాంప్రసాద్ -79979 58226 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎన్. శేషయ్య - 99121 99148